| మార్కు సువార్త 12వ అధ్యాయము | | Mark Chapter 12 |
|---|---|---|
| ఆయన ఉపమాన రీతిగా వారికి బోధింపసాగెను ఎట్లనగా- “ఒక మనుష్యుడు ద్రాక్ష తోట నాటించి దాని చుట్టు కంచె వేయించి ద్రాక్షల తొట్టి తొలిపించి గోపురము కట్టించి కాపులకు దానిని గుత్త కిచ్చి దేశాంతరము పోయెను. | 1 | And he began to speak unto them by parables. *A certain man* ***planted*** *a vineyard, and set an hedge about it, and digged a place for the winefat, and built a tower, and let it out to husbandmen, and went into a far country.* Psa 80:9, Song 8:11, Isa 5:1, Jer 2:21, Matt 21:33, Luke 20:9 |
| పంట కాలమందు ఆ కాపుల నుండి ద్రాక్షతోట పండ్లలో తన భాగము తీసుకొని వచ్చుటకు కాపుల యొద్దకు అతడు ఒక దాసుని పంపగా, | 2 | *And at the season he sent to the husbandmen a servant, that he might receive from the husbandmen of the fruit of the vineyard.* |
| వారు వాని పట్టుకొని కొట్టి వట్టి చేతులతో పంపివేసిరి, | 3 | *And they caught him, and beat him, and sent him away empty.* |
| మరల అతడు మరియొక దాసుని వారి యొద్దకు పంపగా, వారు వానిని తల గాయము చేసి అవమాన పరచిరి. అతడు | 4 | *And again he sent unto them another servant; and at him they cast stones, and wounded him in the head, and sent him away shamefully handled.* |
| మరియొకని పంపగా వానిని చంపిరి. అతడింక అనేకులను పంపగా వారు కొందరినికొట్టిరి,మరి కొందరినిచంపిరి. ఇంకను | 5 | *And again he sent another; and him they killed, and many others; beating some, and killing some.* |
| అతనికి ప్రియకుమారుడొకడుండెను గనుకవారు తన కుమారునిసన్మానించెదరనుకొని తుదకు వారియొద్దకు అతనిని పంపెను. | 6 | *Having yet therefore one son, his wellbeloved, he sent him also last unto them, saying, They will reverence my son.* |
| అయితే ఆ కాపులు ఇతడు వారసుడు ఇతని చంపుదము రండి, అప్పుడు స్వాస్థ్యము మనదగునని తమలో తాము చెప్పుకొని, | 7 | *But those husbandmen said among themselves, This is the heir; come, let us kill him, and the inheritance shall be our's.* |
| అతనిని పట్టుకొని చంపి ద్రాక్ష తోట వెలుపల పారవేసిరి. | 8 | *And they took him, and killed him, and cast him out of the vineyard.* |
| కావున ఆ ద్రాక్ష తోట యజమానుడు ఏమి చేయును? అతడు వచ్చి, ఆ కాపులను సంహరించి, ఇతరులకు ఆ ద్రాక్ష తోట ఇచ్చును గదా? మరియు | 9 | *What shall therefore the lord of the vineyard do? he will come and destroy the husbandmen, and will give the vineyard unto others.* |
| ఇల్లుకట్టువారు నిరాకరించిన రాయి మూలకు తలరాయి ఆయెను- | 10 | *And have ye not read this scripture; The stone which the builders rejected is be-come the head of the corner:* Psa 118:22, Matt 21:42, Luke 20:17, Acts 4:11, Eph 2:20, 1st Pet 2:7 |
| ఇది ప్రభువు వలననే కలిగెను, ఇది మన కన్నులకు ఆశ్చర్యము, అను లేఖనము మీరు చదువలేదా?” అని అడుగగా, | 11 | *This was the Lord's doing, and it is marvellous in our eyes?* Psa 118:23, Matt 21:42, Eph 2:20, 1st Pet 2:7 |
| తమ్మును గూర్చి ఆ ఉపమానము చెప్పెనని వారు గ్రహించి ఆయనను పట్టుకొనుటకు సమయము చూచుచుండిరి గాని జన సమూహమునకు భయపడి ఆయనను విడిచిపోయిరి. | 12 | And they sought to lay hold on him, but feared the people: for they knew that he had spoken the parable against them: and they left him, and went their way. |
| వారు మాటలలో ఆయనను చిక్కు పరచవలెనని పరిసయ్యులను హేరోదీయులను కొందరిని ఆయన యొద్దకు పంపిరి. | 13 | And they send unto him certain of the Pharisees and of the Herodians, to **catch** him in his words. Matt 22:15, Luke 20:20 |
| వారు వచ్చి- బోధకుడా, నీవు సత్యవంతుడవు నీవు ఎవరిని లక్ష్యపెట్టని వాడవని మే మెరుగుదుము నీవు మోమాటము లేనివాడవై దేవుని మార్గము సత్యముగా బోధించువాడవు. కైసరుకు పన్నిచ్చుట న్యాయమా? కాదా? | 14 | And when they were come, they say unto him, Master, we know that thou art true, and carest for no man: for thou regardest not the person of men, but teachest the way of God in truth: Is it lawful to give tribute to Caesar, or not? |
| ఇచ్చెదమా? ఇయ్యకుందుమా? అని ఆయన నడిగిరి. ఆయన వారి వేషధారణ నెరిగి- “మీరు నన్నెందుకు శోధించు చున్నారు? ఒక దేనారము నాయొద్దకు తెచ్చి చూపుడి” అని వారితో చెప్పెను. | 15 | Shall we give, or shall we not give? But he, **knowing** their hypocrisy, said unto them, *Why tempt ye me? bring me a penny, that I may see it.* Psa 139:2, Matt 9:4, 12:15, 12:25, Luke 5:22, 6:8, 9:47, 11:17, Heb 4:13 |
| వారు తెచ్చిరి, ఆయన - “ఈ రూపమును పై వ్రాతయు ఎవరివి? ‘అని వారినడుగగా, వారు- కైసరువి అనిరి. | 16 | And they brought it. And he saith unto them, *Whose is this image and superscription?* And they said unto him, Caesar's. |

| | | |
|---|---|---|
| అందుకు యేసు - "కైసరువి కైసరునకును, దేవునివి దేవునికిని చెల్లించుడి" అని వారితో చెప్పగా వారాయనను గూర్చి బహుగా ఆశ్చర్యపడిరి. | 17 | And Jesus answering said unto them, *Render to Caesar the things that are Caesar's, and to God the things that are God's.* And they marvelled at him. |
| పునరుత్థానము లేదని చెప్పెడి సద్దూకయ్యులు ఆయన యొద్దకు వచ్చి- | 18 | Then come unto him the **Sadducees**, which say there is no resurrection; and they asked him, saying, Matt 22:23, Luke 20:27 |
| బోధకుడా, తన భార్య బ్రతికి యుండగా ఒకడు పిల్లలు లేక చనిపోయిన యెడల వాని సహోదరుడు వాని భార్యను పెండ్లిచేసికొని తన సహోదరునికి సంతానము కలుగజేయ<br>వలెనని మోషే మాకు వ్రాసియిచ్చెను. | 19 | Master, Moses wrote unto us, If a man's brother die, and leave his wife behind him, and leave no children, that his brother should take his wife, and **raise** up seed unto his brother. Gen 38:8, Deut 25:5, Matt 22:24, Luke 20:28 |
| ఏడుగురు సహోదరులుండిరి. మొదటి వాడు ఒక స్త్రీని పెండ్లిచేసుకొని సంతానము లేక చనిపోయెను. | 20 | Now there were seven brethren: and the first took a wife, and dying left no seed. |
| గనుక రెండవ వాడు ఆమెను పెండ్లి చేసుకొనెను వాడును సంతానము లేక చనిపోయెను. అటువలెనే మూడవ వాడును చనిపోయెను. | 21 | And the second took her, and died, neither left he any seed: and the third likewise. |
| ఇట్లు ఏడుగురును సంతానము లేకనే చనిపోయిరి, అందరి వెనుక ఆ స్త్రీయును చనిపోయెను. | 22 | And the seven had her, and left no seed: last of all the woman died also. |
| పునరుత్థానమందు వారిలో ఎవరికి ఆమె భార్యగా ఉండును? ఆమె ఆ ఏడుగురికిని భార్య ఆయెను గదా అని అడిగిరి. | 23 | In the resurrection therefore, when they shall rise, whose wife shall she be of them? for the seven had her to wife. |
| అందుకు యేసు- "మీరు లేఖములను గాని దేవుని శక్తిని గాని ఎరుగక పోవుటవలననే పొరబడుచున్నారు | 24 | And Jesus answering said unto them, *Do ye not therefore err, because ye know not the scriptures, neither the power of God?* |
| వారు మృతులలో నుండి లేచునప్పుడు పెండ్లి చేసుకొనరు, పెండ్లి కియ్యబడరు గాని పరలోకమందున్న దూతలవలె ఉందురు. | 25 | *For when they shall rise from the dead, they neither marry, nor are given in marriage; but are as the angels which are in heaven.* |
| వారు లేచెదరని మృతులను గూర్చిన సంగతి మోషే గ్రంథ మందలి పొదను గురించిన భాగములో మీరు చదువలేదా? ఆ భాగములో దేవుడు- నేను అబ్రాహాము దేవుడను ఇస్సాకు దేవుడను యాకోబు దేవుడనని అతనితో చెప్పెను. | 26 | *And as touching the dead, that they rise: have ye not read in the book of Moses, how in the bush God spake unto him, saying, **I am** the God of Abraham, and the God of Isaac, and the God of Jacob?* Exod 3:6, Matt 22:32, Luke 20:37, Acts 7:32 |
| ఆయన సజీవుల దేవుడు గాని మృతుల దేవుడు గాడు. కావున మీరు బహుగా పొరబడుచున్నారు" అని వారితో చెప్పెను. | 27 | *He is not the God of the dead, but the God of the living: ye therefore do greatly err.* |
| శాస్త్రులలో ఒకడు వచ్చి వారు తర్కించుట విని ఆయన వారికి బాగుగా ఉత్తరమిచ్చెనని గ్రహించి, ఆజ్ఞలన్నిటిలో ప్రధాన<br>మైనదేదని ఆయననడిగెను. | 28 | And one of the scribes came, and having heard them reasoning together, and perceiving that he had answered them well, asked him, Which is the first commandment of all? |
| అందుకు యేసు "ప్రధానమైనది ఏదనగా - ఓ ఇశ్రాయేలూ, వినుము మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు, | 29 | And Jesus answered him, *The first of all the commandments is, Hear, O Israel; The Lord our God is one Lord:* Deut 6:4 |
| నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణబలముతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ, | 30 | *And thou shalt love the Lord thy God with all thy heart, and with all thy soul, and with all thy mind, and with all thy strength: this is the first commandment.* Deut 6:5 Deut 10:12, Matt 22:37, Luke 10:27 |
| ంండవది, నీవు నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమింప వలెననునది రెండవ ఆజ్ఞ. వీటికంటే ముఖ్యమైన ఆజ్ఞ మరేదియులేదు" అని అతనితో చెప్పెను. ఆ శాస్త్రి- | 31 | *And the second is like, namely this, **Thou** shalt love thy neighbour as thyself. There is none other commandment greater than these.* Lev 19:18, Matt 5:43, Matt 19:19, Matt 22:39, Luke 10:27, Rom 13:9, Gal 5:14, Jam 2:8 |
| బోధకుడా, బాగుగా చెప్పితివి ఆయన అద్వితీయు డనియు ఆయన తప్ప వేరొకడు | 32 | And the scribe said unto him, Well, Master, thou hast said the truth: for there is one God; and there is none |

| | | |
|---|---|---|
| లేదనియు నీవు చెప్పిన మాట సత్యమే. | | other but he: |
| పూర్ణ హృదయముతోను పూర్ణ వివేకముతోను పూర్ణ బలము తోను ఆయనను ప్రేమించుటయు ఒకడు తన్ను వలె తన పొరుగువారిని ప్రేమించుటయు, సర్వాంగ హోమములన్నిటి కంటెను,బలుల కంటెను అధికమని ఆయనతో చెప్పెను. అతడు | 33 | And to love him with all the heart, with all the understanding, and with all the soul,and with all the strength,and to love his neighbhour as himself, is more than all whole burnt offerings and sacrifices. 1st Sam 15:22 |
| వివేకముగా ఉత్తరమిచ్చెనని యేసు గ్రహించి "నీవు దేవుని రాజ్యమునకు దూరముగా లేవు" అని అతనితో చెప్పెను. ఆ తరువాత ఎవడును ఆయనను ఏ ప్రశ్నయు అడుగ తెగింపలేదు. | 34 | And when Jesus saw that he answered discreetly, he said unto him, *Thou art not far from the kingdom of God.* And no man after that durst ask him any question. |
| ఒకప్పుడు యేసు దేవాలయములో బోధించుచు, "క్రీస్తు దావీదు కుమారుడని శాస్త్రులు చెప్పుచున్నారేమి ? | 35 | And Jesus **answered** and said, while he taught in the temple, *How say the scribes that Christ is the son of David?* Matt 22:41, Luke 20:41 |
| నేను నీ శత్రువులను నీకు పాదపీఠముగా ఉంచువరకు నీవు నా కుడివైపున కూర్చుండుమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెనని దావీదే పరిశుద్ధాత్మవలన చెప్పెను. | 36 | *For David himself said by the Holy Ghost, The LORD said to my Lord, Sit thou on my right hand, till I make thine enemies thy footstool.* Psa 110:1, Matt 22:44, 26:64, Luke 20:42, Acts 2:34, 1st Cor 15:25, Heb 1:13 |
| దావీదు ఆయనను ప్రభువని చెప్పుచున్నాడే, ఆయన ఏలాగు అతని కుమారుడగును?" అని అడిగెను. సామాన్య జనులు ఆయన మాటలు సంతోషముతో విను<br>చుండిరి. | 37 | *David therefore himself calleth him Lord; and whence is he then his son?* And the common people heard him gladly. |
| మరియు ఆయన వారికి బోధించుచు - "శాస్త్రులను గూర్చి జాగ్రత్త పడుడి. వారు నిలువుటంగీలు ధరించుకొని తిరుగుటను, సంత వీధులలో వందనములను, | 38 | And he said unto them in his doctrine, *Beware of the scribes, which love to go in long clothing, and **love** salutations in the marketplaces.* Matt 23:6, Luke 20:46 |
| సమాజ మందిరములలో అగ్ర పీఠములను విందులలో అగ్ర స్థానములను కోరుచు | 39 | *And the chief seats in the synagogues, and the uppermost rooms at feasts:* |
| విధవరాండ్ర ఇండ్లు దిగమ్రింగుచు మాయ వేషముగా దీర్ఘప్రార్థనలు చేయుదురు. వీరు మరి విశేషముగా శిక్ష పొందుదురు" అనెను. | 40 | *Which **devour** widows' houses, and for a pretence make long prayers: these shall receive greater damnation.* Ezek 22:25, Matt 23:14, Luke 20:47, 2nd Tim 3:6, Titus 1:11 |
| ఆయన కానుక పెట్టె యెదుట కూర్చుండి, జన సమూహము ఆ కానుక పెట్టెలో డబ్బులు వేయుట చూచుచుండెను. ధనవంతులైన వారనేకులు దానిలో విశేషముగా సొమ్ము వేయుచుండిరి. | 41 | And Jesus sat over against the treasury, and beheld how the people cast money into the treasury: and many that were rich cast in much. |
| ఒక బీద విధవరాలు వచ్చి రెండు కాసులు వేయగా, | 42 | And there came a certain poor widow, and she threw in two mites, which make a farthing. |
| ఆయన తన శిష్యులను పిలిచి- "కానుక పెట్టెలో డబ్బులు వేసిన వారందరి కంటె ఈ బీద విధవరాలు ఎక్కువ వేసెనని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను, వారందరు తమకు కలిగినసమృద్ధిలో నుండి వేసిరి | 43 | And he called unto him his disciples, and saith unto them, *Verily I say unto you, That this poor widow hath cast more in, than all they which have cast into the treasury:* |
| గాని ఈమె తన లేమిలో తనకు కలిగిన దంతయు అనగా తన జీవనమంతయు వేసెను" అని చెప్పెను. | 44 | *For all they did cast in of their abundance; but she of her want did cast in all that she had, even all her living.* |